

2లో

ఎమ్మెల్యే ను అభినందించిన పట్టణ నాయకులు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 08 బుధవారం సంపుటి : 27 సంచిక : 248

# వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత జగనన్న దే





అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: అన్నదాతలకు ఆదుకుంటూ, వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. 'వైయస్సార్ రైతు భరోసా -హొ పిఎం కిసాన్' పథకంలో భాగంగా వరుసగా ఐదో ఏడాది రెండో విడత నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్న సందర్భంగా మంగళ వారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 2లో

# టౌన్ ప్లానింగ్ అక్రమాల దందా - కమిషనర్ అండ దండ

## - గిద్దలూరు లో అడ్డగోలుగా దోచుకుంటున్న పంచాయతీ అధికారులు



(ఎడిటర్, అగ్ని న్యూస్) : జిల్లాలోని గిద్దలూరు నగర పంచాయతీలో అధికారులు అక్రమాల దందా అడ్డగోలుగా సాగిస్తున్న వైనం ఇది. టౌన్ ప్లానింగ్ అధికారులు, కమిషనర్ తో కుమ్మక్కై నిలువు దోపిడీ చేస్తున్న తీరు ఇది. గతంలో ఎప్పుడో చేసిన పనులను మళ్లీ మళ్లీ చేసినట్లు చూపిస్తూ.., నెలవారిగా లక్షల్లో స్వాహా చేస్తున్న అధికారుల నైజం ఇది.గిద్దలూరు నగర పంచాయతీ అధికారుల అవినీతి అరాచకాలతో జనం గగ్గోలు పెడుతున్న దుస్థితి మనం చూస్తున్నాం. అపార్ట్మెంట్ల నిర్మాణాలు, లేఅవుట్ల వద్ద అనుమతుల కొరకు దందాలు ఇబ్బడిముబ్బడిగా దోచుకోవడమే, టౌన్ ప్లానింగ్ అధికారులు పనిగా పెట్టుకున్న పరిస్థితి ఇక్కడ కనిపిస్తుంది. టౌన్ ప్లానింగ్ అధికారులకు అండదండగా వత్తాసు పలుక్కుంటూ, అడ్డగోలు దోపిడీలో సింహభాగం తన వాటాగా తీసుకుంటూ గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ చేస్తున్న అవినీతి బాగోతం ఇది. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అవినీతి మరకంటని రాజకీయాలు చేస్తూ, నిజాయితీ పరునిగా 6

# గుండెపోటు తో వైద్యులు ప్రభాకర్ మృతి



2లో

# బకింగ్ హాం కెనాల్ బ్రిడ్జిని పరిశీలించిన మాజీ మంత్రి దేవినేని



2లో

## ఎమ్మెల్యే ను అభినందించిన పట్టణ నాయకులు

అగ్నిన్యూస్, మార్కాపురం: ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సామాజిక, సాధికార బస్సు యాత్ర బహిరంగ సభ విజయవంతమైన సందర్భంగా మంగళవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి , ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డిని పలువురు నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.అలాగే కెపి నాగార్జున రెడ్డి కి వచ్చే ఎన్నికల్లో మరోసారి పోటీ చేసే అవకాశం రావడం పట్ల ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, ఏవన్ గ్లోబల్ అధినేత ,రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గొలమరి శ్రీనివాస రెడ్డి, తర్లుపాడు ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మార్కాపురం ఎంపీపీ పోరెడ్డి అరుణ చెంచి రెడ్డి, కౌన్సిలర్ బుస్సెట్టి నాగేశ్వరావు, వైఎస్ఆర్సిపి నాయకులు పి ఎల్ పి యాదవ్ , మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శేషయ్య,11వవార్డు ఇంచార్జ్ ఉత్తమ్ కుమార్ ఉన్నారు.

## బకింగ్ హం కెనాల్ బ్రిడ్జిని పరిశీలించిన మాజీ మంత్రి దేవినేని

అగ్ని న్యూస్,ఒంగోలు: కొత్తపట్నం రోడ్డులో కొద్దిపాటి వర్షాలకే దెబ్బతిన్న బకింగ్ హమ్ కెనాల్ బ్రిడ్జి యొక్క అప్రోచ్ రోడ్డు పనులను మాజీ మంత్రి , టీడీపీ నాయకులు దేవినేని ఉమా మహేశ్వరరావు మంగళవారం సందర్శించారు. మాజీ శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్, దామచర్ల జనార్ధన్ లతో కలిసి ఆయన బ్రిడ్జి వద్ద ఏర్పడిన గుంతను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన నిర్వహణ చేపట్టక పోవడం వల్ల చారిత్రాత్మక బకింగ్ హమ్ కెనాల్ బ్రిడ్జి వద్ద డామేజ్ ఏర్పడింది అని విమర్శించారు. బ్రిటీష్ ప్రభుత్వం అప్పట్లో విశాఖపట్నం నుంచి చెన్నై వరకు సరుకు రవాణా కోసం ఈ కెనాల్ ని నిర్మించిన విషయం తెలిసిందే.

## గుండెపోటు తో వైద్యులు ప్రభాకర్ మృతి

అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని ఎస్ వి వైద్యశాల అధినేత డాక్టర్ పద్మజ భర్త డాక్టర్ ప్రభాకర్ సోనియా రాత్రి గుండెపోటు తో మరణించారు. డాక్టర్ దంపతులు గత కొంతకాలంగా తిరుపతి లో శ్రీవారి సేవలో ఉన్నారు.మృతదేహాన్ని మంగళవారం మధ్యాహ్నం కు మార్కాపురం తీసుకుని వచ్చారు. అంత్యక్రియలు నేటి ఉదయం నిర్వహిస్తామని ,ఆయన అల్లుడు డాక్టర్ విజయ్ తెలిపారు. డాక్టర్ ప్రభాకర్మృతి చెందిన విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, వైద్యులు మంగళవారం సాయంత్రం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత జగనన్న దే

నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.హొ దీనికి అనుబంధంగా యర్రగొండపాలెం లోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ - బాబు జగ్జీవన్ రామ్హొ ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్,హొ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తో కలిసి మంత్రి నాగార్జున పాల్గొన్నారు. జిల్లాలో ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న రైతులకు రూ.122.03 కోట్ల విలువైన బ్యాంకు చెక్కులను అందచేశారు.ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవసాయానికి సరికొత్త నిర్వచనం సృష్టించారని అన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా విత్తన సరఫరా నుంచి పంట విక్రయం వరకు క్షేత్రస్థాయిలోనే అన్ని సేవలు రైతులకు అందేలా చర్యలు తీసుకోవడమే దీనికి నిదర్శనమని అన్నారు. ప్రతి పంటకు మద్దతు ధరను ప్రకటించడంతో పాటు పంట నష్టపోయిన రైతులకు ఏ సీజన్లోని పరిహారాన్ని ఆ సీజన్లోనే అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలలోనే డబ్బులు జమ చేస్తున్నట్లు తెలిపారు. హొమంత్రి సురేష్ మాట్లాడుతూ రైతు పచ్చగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, అందుకే వ్యవసాయ రంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు.సాగు చేస్తూ పంటల వివరాలను ఈ - క్రాప్ చేయించుకున్న రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటున్నట్లు తెలిపారు. రైతులకు ఏ విధమైన సహాయం కావాలన్నా గ్రామస్థాయిలోనే రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం తీర్చుతున్నట్లు పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతుల పాలిట ఆధునిక దేవాలయాలుగా ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు.వెలిగొండ ప్రాజెక్టు పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేసి నీళ్ళు పంపిణీ చేసేలా చూస్తామన్నారు. నిర్వాసితులకు రూ. 800 కోట్ల పైచిలుకు నష్టపరిహారాన్ని అందించడానికి సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. పునరావాస కాలనీలలో కూడా త్వరలోనే మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తామని ప్రకటించారు. వరికపూడిసెల, తీగలేరు కాలువ పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని,హొ తద్వారా పుల్లలచెరువు మండలంలో తాగు, సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా - పిఎం కిసాన్ పథకంలో భాగంగా 2023 - 24 సంవత్సరంలో రెండో విడతలో సొంత భూములు కలిగి ఉన్న రైతులకు రూ.122.03కోట్లను ప్రస్తుతం విడుదల చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 2,95,114 రైతు కుటుంబాలకు ప్రయోజనం కలుగుతున్నట్లు తెలిపారు. ఈ డబ్బులను వ్యవసాయ ఖర్చుల కోసం వినియోగించుకోవాలని రైతులకు ఆయన సూచించారు. ఈ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు రూ.725.91 కోట్ల ఆర్థిక సహాయాన్ని రైతులకు అందించినట్లు వివరించారు. అదేవిధంగా బిందు,తుంపర సేద్యం కింద జిల్లాలో 6919 మంది రైతులకు రూ.90 కోట్ల విలువైన పరికరాలను అందించడానికి పరిపాలన అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో రూ.76 కోట్లకు పైగా రాయితీ లభిస్తున్నట్లు చెప్పారు. జడ్పీ చైర్పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ రైతులకు మేలు చేయటంలో తండ్రికి తగిన వారసుడిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి అన్ని వర్గాలకు మేలు చేశారని అన్నారు. అనంతరం బిందు - తుంపర సేద్యం చేస్తున్న రైతులకు మంజూరైన పరికరాలను మంత్రులు, కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవన అధికారి గోపీచంద్, ఏపీ ఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ పి.వి.రమణ, ఆత్మ పి.డి. అన్నపూర్ణ, ప్రకృతి సేద్యం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, మండల స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. మర్దన్ అలీ, డి.ఎల్.డి.ఓ.సాయికుమార్, పలువురు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### అక్రమంగా నిల్వ ఉంచిన

# బియ్యం పట్టివేత



అగ్ని న్యూస్, కంభం:బేస్తవారిపేట మండలంలోని బసినేపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పౌరసరఫరాల శాఖ కు చెందిన 66 టిక్కిల (50 కేజీల) రేషన్ బియ్యాన్ని రెవెన్యూ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సోమవారం అర్ధరాత్రి సీజ్ చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు బసినేపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన బియ్యాన్ని సీజ్ చేసి (6ఏ) కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.కాగావాటి వివరాలు మాత్రం రెవిన్యూ అధికారులు బయటికి తెలియనియడం లేదు.

## వైయస్సార్ భీమానగదు అందజేత



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని 16వ వార్డు బాపూజీ కాలనీ కి చెందిన అంగన్వాడి ఆయా నూతలపాటి కాంతమ్మ ఇటీవల మృతి చెందింది. ప్రభుత్వం అందించే వైయస్సార్ బీమాకు ఆమె అర్హురాలు కావడంతో వారి కుమారుడు లక్ష్మణ్ కు మట్టి ఖర్చుల నిమిత్తం10 వేల రూపాయలను 16 వార్డు కౌన్సిలర్ దారి వేముల హర్షిత బాబీ మంగళవారం బాపూజీ కాలనీలోని వారి స్వగృహం వద్దకు వెళ్లి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ షేక్ నాసర్ వలి, సచివాలయ సిబ్బంది ఆదినారాయణ, వాలంటీర్లు శివప్రసాద్ నాయక్, శ్రీను, కరీం భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా లో సీఎం జగన్ ఫోటో

### - సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన టిడిపి



అగ్ని న్యూస్, మార్కాపురం: యర్రగొండపాలెం నియోజకవర్గంలోని దోర్నాల మండలం చెర్లోపల్లి గ్రామంలో ఓటర్ల జాబితాలో సీఎం జగన్ ఫోటో తో ఓటు ప్రచురితం అవడంపై టీడీపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ కు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మంగళవారం ఈ మేరకు ఫిర్యాదు చేశారు.ఓటర్ల నమోదు,ప్రచురణ ప్రక్రియపై నిర్లక్ష్యం వహించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జడ్డా రవి, మాబు,బట్టు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ప్రాథమిక హక్కులు వినియోగించుకోవాలి




అగ్ని న్యూస్, గిద్దలూరు: ప్రతీ ఒక్కరూ ప్రాథమిక హక్కులు వినియోగించు కోవాలని ప్రాంతీయ వైద్యశాల ఇంఛార్జి సూపరెండెంట్ డాక్టర్.కె.వి.సుధాకర్ తెలిపారు. మాత శిశు సంరక్షణ దినోత్సవం సందర్భంగా గిద్దలూరు ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో మంగళవారం ఉదయం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్.కె.వి.సుధాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతీ వ్యక్తి ప్రాథమిక హక్కులను కుల,మత,ప్రాంతీయ భేదం లేకుండా మన హక్కులు ఉపయోగించు కోవాలని తెలిపారు. గిద్దలూరు ప్రాంతీయ వైద్యశాల నందు నవజాత శిశువుకు కావలసిన అన్ని సదుపాయాలు, వ్యాక్సీన్స్ ఇక్కడ ఉన్నాయని, గర్భిణీ స్త్రీలకు కావలసిన అన్ని రకముల సదుపాయాలు ఉన్నాయని,తల్లిదండ్రులకు చెప్పుకోలేని అనారోగ్య సమస్యలు ఉన్నవారికి కావలసిన డాక్టర్స్ అందుబాటులో ఉన్నారని తెలిపారు. అనంతరం న్యాయవాదులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కె రవిప్రకాష్, బాబు, సి.హెచ్.పోలయ్య, ఎం.పిచ్చయ్య యాదవ్, యస్.కె.ఫాజిల్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, హాస్పిటల్ స్టాఫ్,పేషెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## తామర పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



అగ్ని న్యూస్,మార్కాపురం: మిరప లో తామర పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మార్కాపురం ఉద్యాన అధికారి డి. రమేష్ తెలిపారు. మంగళవారం వేములకోట గ్రామంలో రైతుల మిరప తోటలు పరిశీలించిన ఆయన తామర పురుగులు ఉన్నట్లుగా గమనించి, రైతులకు సూచనలు చేశారు. ఈ తామర పురుగులు తల్లీ పిల్లపురుగులు ఆకులు అడుగు భాగంలో గుంపులుగా చేరి రసాన్ని పీల్చడం వల్ల ఆకులు పైకి ముడుచుకు పోతాయి అని తెలియజేశారు. నివారణ చర్యలకు ఎసిఫేట్ 1.5 గ్రాము/లీటర్ లేదా పిప్రోనిల్ 2 విం లీ లేదా స్పైనోసాడ్స్0.25 మి లీ లేదా క్లోరోపైరీఫాస్ 2 మి లీ ఒక లెటర్ నీటికి అవసరాన్ని బట్టి పిచికారి చేయాలని, అంతేగాకుండా రైతు పొలంలో మిరప పంటపై అధిక గాఢత గల మందులను వాడడంతో మిరప ఆకులు ఎండిపోవడం గమనించి మొక్కలు తిరిగి కోలుకోవడానికి అనుగుణంగా గ్లూకోజ్ వాటర్ లేదా చక్కెర నీళ్లు కలిపి పైపాటుకు పిచికారి చేసుకోవాలని, మిరప నర్సరీల వద్దకు వెళ్లి రికార్డులను పరిశీలించి గవర్నమెంట్ ఆదేశాల ప్రకారం వారి యొక్క ఉత్పత్తులను రికార్డుల లో పొందు పరచవలనని తెలియజేశారు. ఈ తనిఖీలలో సహాయకులు భాగ్యలక్ష్మి,వేములకోట వ్యవసాయ సహాయకులు మల్లికార్జునలు పాల్గొన్నారు.

## కొత్తకోటలో ఉచిత వైద్య శిబిరం




అగ్ని న్యూస్, గిద్దలూరు: డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో గిద్దలూరు డాక్టర్ బ్రహ్మానందరెడ్డి హాస్పటల్ వారు మండలంలోని కొత్తకోట గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం నిర్వహించిన ఈ శిబిరంలో 274 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరం అయిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అలాగే ఉచితముగా ఆపరేషన్ కూడా చేస్తున్నాం అని డాక్టర్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.



## నేడు పొదలకొండపల్లిలో ఉచిత వైద్య శిబిరం

అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలంలోని పొదల కొండపల్లి గ్రామ పంచాయతీలో నేడు ఆంజనేయ స్వామి ఆలయం నందు యంపీపీ కడప లక్ష్మి , వైసీపీ నాయకులు కడప వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు శాంతిరాం జనరల్ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేయనున్న ఈ శిబిరం నందు బిపి ,షుగర్,ఈసీజీ ,గుండె సంబంధిత వ్యాధులు, కీళ్లు, ఎముకలు, నరాల సంబంధిత వ్యాధులు,చిన్నపిల్లల వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ,ఉచిత మందులు పంపిణీ చేయడం జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు.గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కడప లక్ష్మి , వైసిపి నాయకులు వంశిధర్ రెడ్డి లు కోరారు.

## ఓటర్ వెరిఫికేషన్ మీద దృష్టి సారించాలి

### - కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే కందుల పిలుపు



అగ్ని న్యూస్, మార్కాపురం:తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓటర్ వెరిఫికేషన్ పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మండలంలోని పెదనాగులవరం, నికరంపల్లి, జమ్మనపల్లి,కోలభీమునిపాడుకే కొత్తపల్లి, బిరుదుల నరవ, తిప్పాయపాలెం, చింతగుంట, మాల్యవంతునిపాడు, రామచంద్రపురం, వేములకోట గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ సభ్యులకు, నాయకులకు పలు సూచనలు చేశారు. ఈనెల 12వ తేదీ లోపు" భవిష్యత్తు గ్యారెంటీ" బాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నియోజకవర్గంలోని గ్రామాల్లో, పట్టణంలోని వార్డుల్లో పూర్తిచేయాలని చేయాలని, ఓటర్ వెరిఫికేషన్ మీద పూర్తిగా దృష్టి సారించాలని బూత్ కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు ,ఎల్లావుల కాశయ్య, గోలమారి నాసర్ రెడ్డి, మట్టం వెంకటేశ్వర్లు, బొగ్గు శేఖర్ రెడ్డి, రమణారెడ్డి, నాగిరెడ్డి, వివిధ గ్రామాల్లో ఉన్న తెలుగుదేశం నాయకులుబూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి క్రీడలలో 3వ స్థానం సాధించిన

# వైడి పాడు విద్యార్థి



అగ్ని న్యూస్,పెద్దరవీడు: మండలంలోని ఏనుగులదిన్నెపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని జిల్లెల శివలక్ష్మి, ఎస్.జీ.ఎఫ్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ క్రీడాంశంలో మూడవ స్థానంలో అర్హత సాదించింది. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షతన జరిగిన అభినందన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బలుసుపాటి నాగరాజు పాల్గొని జిల్లెల శివలక్ష్మికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయుడు యు.మధుసుందన్‌రావు,పాఠశాల చైర్మన్ ఏర్వ పెద్ద శివారెడ్డి,పాఠశాల సిబ్బంది,పిడి దేవాండ్ల చంద్ర,పీఈటీ బలుసుపాటి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగి సస్పెండ్

State Bank of India

Bank of India, Chirala

అగ్ని న్యూస్,చీరాల : ఎస్బీఐ మెయిన్ బ్రాంచ్ లో అవకతవకలకు పాల్పడిన ఉద్యోగి సోమశేఖర్ సస్పెండ్ అయ్యారు.అతను ఒకరికి మంజూరైన 25 లక్షల రూపాయల రుణాన్ని మరొకరి అకౌంట్లో వేయడాన్ని గుర్తించిన బ్యాంకు చీఫ్ మేనేజర్ రామానాయుడు తక్షణమే చర్యలు తీసుకున్నారు. రుణం మంజూరైన వ్యక్తికి ఆ మొత్తం చేర్చారు. ఇందుకు కారకుడైన సోమశేఖర్ ను బ్యాంకు ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.తమ వద్ద ప్రజల సొమ్ము భద్రమని రామానాయుడు మంగళవారం చెప్పారు.

# సబ్సిడీపై శనగ విత్తనాల పంపిణీ



అగ్ని న్యూస్, మార్కాపురం: మండలంలోని భూపతిపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోని మిట్టమీదపల్లి గ్రామంలో ప్రభుత్వం ద్వారా 40శాతం రాయితీపై అందించే శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం యం.పీ.పీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది.యం.పీ.పీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, మార్కాపురం సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి, ఏ.యం.సీ చైర్మన్ గోలమారి శ్రీనివాస రెడ్డి రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాలను పంపిణీ చేశారు. జెజి-11శనగ విత్తనాల రకం ఒక క్వింటా పూర్తి ధర 8100 రూపాయలు కాగా సబ్సిడీ 40శాతం అనగా 3240 రూపాయలు పోగా,రైతు వాటా 4860 రూపాయలు చెల్లించవలెనని ఏఓ తెలిపారు.ఈ కార్యక్రమంలోఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, యం.పీ.టీ.సి లక్ష్మీ , భూపతిపల్లి, తిప్పాయపాలెం ఆర్.బీ.కె సిబ్బంది రమణి, శివ శంకర్ నాయక్, మిట్టమీదపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఖాదీ వస్త్రాలు మన సాంప్రదాయ నేస్తాలు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఖాదీ వస్త్రాలు మన సంప్రదాయ నేస్తాలని యం ఈ ఓ ఆంజనేయులు తెలిపారు. ఖాదీ మహోత్సవం వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల స్థాయిలో వ్యాస రచన, డిబేట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యం ఈ ఓ మాట్లాడుతూ గత వారంలో పాఠశాల స్థాయిలో జరిగిన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మంగళవారం మండల స్థాయి లో పోటీలు నిర్వహించినట్లు అయన తెలిపారు.అంతరించి పోతున్న ఖాదీవస్త్రాల ప్రాముఖ్యత ను విద్యార్థులకు తెలియచేయుటకు ఈ పోటీలు దోహద పడతాయని ఖాదీ వస్త్రాలు మన సంప్రదాయ నేస్తాలుగా గుర్తించినప్పుడు వాటిని ధరించడానికి అలవాటు పడతారని,అందువన అనేకమంది జీవనోపాధికి ఇవి తోడ్పడాయన్నారు. నాటి ఖాదీ పంచా, చొక్కా, నేత చీరలు, అగ్గి పెట్టెలో పట్టే పట్టు వస్త్రాలు,మన దేశ చరిత్ర,సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలని యం ఈ ఓ తెలిపారు. ఈ పోటీలలో జడ్ పి హెచ్ ఎస్ వై పాలెం విద్యార్ధిని రాజేశ్వరి మొదటి బహుమతి, కే జి బి వి నుండి అమృత 2వ ,జి హెచ్ ఎస్ వై పాలెం నుండి సుమియ 3వ బహుమతి పొందినట్లు యం ఈ ఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు రత్తయ్య, శ్రీకాంత్ వ్యవహరించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# టౌన్ ప్లానింగ్ అక్రమాల దందా - కమిషనర్ అండ దండ



గుర్తింపు తెచ్చుకొంటే, ఆయనకు మరక అంటేలా నగర పంచాయతీ అధికారులు వ్యవహరిస్తున్న వైనం ఇక్కడమనం గమనించొచ్చు. గతంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు, పలుమార్లు పంచాయతీ అధికారులను హెచ్చరించినా వారి నైజంలో ఏ మాత్రం మార్పు రాని పరిస్థితి చూడొచ్చు. గిద్దలూరు లోని ఒక అపార్ట్మెంట్ కి నాలుగు ఫ్లోర్లకే అనుమతి ఉండగా, ఐదో ఫ్లోర్ అనుమతి కోసం రెండు లక్షల 50 వేలు ముక్కు పిండి వసూలు చేసిన నగర పంచాయతీ అధికారుల దాస్టికం ఇక్కడ చూడొచ్చు. అధికారుల అడ్డగోలు దోపిడీకి అడ్డు, అదుపు లేకుండా పోతుందని జనం గగ్గోలు పెడుతున్నా అధికారుల తీరుమాత్రం మారడం లేదు. పలువురు బాధితులు, అగ్ని ప్రతినిధితో తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ఈ ప్రబుద్ధులు ఎంతకు తెగించారంటే జగనన్న కాలనీ లేఔట్ కు సమీపంలో ఓ ప్రైవేట్ వ్యక్తుల లేఔట్ కి రోడ్డు అనుమతి లేకుండా వేసి, పది లక్షల రూపాయల నిధులు డ్రా చేశారు. నరవ రోడ్ లోని ఒక అపార్ట్మెంట్లో లేఔట్ అనుమతి పేరుతోటి టౌన్ ప్లానింగ్ అధికారులు దాదాపు ఆరు లక్షల రూపాయలు స్వాహా చేసినట్లు సమాచారం. ఒక హాస్పిటల్ కి అండర్ గ్రౌండ్ కు అనుమతి లేదు.., అయితే ఆ అండర్ గ్రౌండ్ కు అనుమతిస్తున్నట్లుగా చూపించి రెండు లక్షల 50 వేల రూపాయలు దోచేసుకున్న తీరుపట్ల జనం చెవులు కొరుక్కుంటున్నారు. పైపులైన్ల రిపేరు, కల్వర్టుల మరమ్మతుల పేరుతో ప్రతి నెల 80 వేల నుండి లక్ష రూపాయల దాకా బిల్లులు పెడుతూ, చేయని పని చేసినట్లు నిధులు స్వాహా చేస్తున్నా అధికారుల గురించి ఎంత చెప్పినా తక్కువే. సగిలేరు కాలువ వద్ద గ్రావెల్ తోలడం తదితర పనులను కౌన్సిలర్ ఒకరు పూర్తి చేసి,39 వేల రూపాయలు బిల్లు పెడితే, అధికారులు ఏకంగా లక్ష రూపాయలు ఆ పేరుతో డ్రా చేసి కౌన్సిలర్ కి ఝలక్ ఇచ్చిన పరిస్థితి ఇక్కడ మనం చూడొచ్చు. ఇలా ఒకటి కాదు, రెండు కాదు.. అనేక ఉదాహరణలు ఇక్కడ అధికారులు అవినీతికి పరాకాష్టగా కనిపిస్తుంటాయి. బిల్డింగ్ పరిమిషన్ కోసం ఎవరు వెళ్లినా, అన్ని సక్రమంగా ఉన్నా పది నుండి 15వేల రూపాయలు టౌన్ ప్లానింగ్ అధికారులకు ముట్ట చెప్పాల్సిందే అంటూ జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సస్పెండ్ అయిన టిపిఓ, కమిషనర్, ప్రస్తుతం టౌన్ ప్లానింగ్ సెక్రటరీ  కలసి ఒక అపార్ట్మెంట్ విషయంలో తప్పుడు పత్రాలు ఇచ్చినందుకు ఎనిమిది లక్షల రూపాయలు ముక్కు పిండి వసూలు చేయడంతో పాటు, ఒక ప్లాట్లు కూడా గిఫ్టుగా తీసుకున్నట్లు జనం గుసగుసలాడుకుంటున్నారు. ఇలా గిద్దలూరు నగర పంచాయతీ అధికారుల అవినీతి చేష్టల వలన, ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు చెడ్డ పేరు వస్తున్నప్పటికీ, అధికారుల తీరు మాత్రం మారడం లేదు. మరి ఎమ్మెల్యే అన్నా రాంబాబు, నగర పంచాయతీ అధికారులపై సీరియస్ యాక్షన్ తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి మరి!.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)




# మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: మండలంలోని గంగపాలెం, వీర భద్రాపురం రైతు భరోసా కేంద్రాల పరిధిలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాల రైతులకు సాగు చేసే సమయంలో పంటల్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ పిడి, జిల్లా వనరుల కేంద్రం హెడ్ అన్నపూర్ణ అధ్యక్షతన రైతులకు విత్తన శుద్ధి, పచ్చి రొట్ట ఎరువు, పైరులు సాగు చేయడం లింగాకర్షణ బుట్టల తయారి, పట్టలు,వేప సంబంధ పదార్థాల వంటి యాజమాన్య పద్ధతులు పాటించడం, పురుగులు, తెగుళ్ల ఉధృతి తగ్గి తద్వారా సాగు ఖర్చు తగ్గించుకొని నికరాదాయం పెంచుకోవడం గురించి తెలిపారు. అనంతరం వ్యవసాయ అధికారి వివి శేషమ్మ, మిరప, కంది, పత్తి, పొగాకు పంటలలో ఆశించే పురుగులు గురించి వాటి నివారణ గురించి వివరించారు. డిఆర్సి వ్యవసాయ అధికారి శైలజారాణి వాట్సాప్ గ్రూప్ ల గురించి ఎఫ్పీజీ గ్రూపుల గురించి వివరించారు. అనంతరం పొలాలు పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వీఏ ఏ రమేష్, నాగేంద్ర, రైతులు పాల్గొన్నారు

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)

# సామాజిక, సాధికారత ఎక్కడ ?

- వేదికలపై తప్ప ఆచరణలో శూన్యం
- కాంగ్రెస్ పార్టీ విమర్శ




అగ్ని న్యూస్,మార్కాపురం: అట్టడుగు వర్గాలను మరోసారి మోసం చేసేందుకే సామాజిక, సాధికారిక బస్సు యాత్ర పేరుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పర్యటిస్తుందని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు సయ్యద్ జావిద్ అన్వర్,గాలి వెంకట్రామిరెడ్డి, ఖాసిం, నసీరుద్దీన్, సుబ్బారావు లు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక, సాధికారిత  ఎక్కడ ఉందో అర్థం కావడం లేదని, మాకు కాస్త అడ్రస్ చెప్పాలని వారు వైసీపీ నాయకులను  వ్యంగ్యంగా ప్రశ్నించారు. సామాజిక, సాధికారిత  అంటే కేవలం వేదికల మీదికి ఎక్కించి, మైకులు ఇచ్చి  నాయకుల చేత మాట్లాడిస్తే సరిపోదని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం హయాంలో మంత్రులు కేవలం డమ్మీలుగా మారిపోయారని విమర్శించారు. ప్రభుత్వంలో అత్యంత కీలకమైన పదవులన్నీ ముఖ్యమంత్రి సామాజిక వర్గానికే అంటగట్టి, ఏమాత్రం  ప్రాధాన్యత లేని శాఖలను, కార్పొరేషన్ల ను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కట్టబెట్టారని విమర్శించారు. యూనివర్సిటీలకు ముఖ్య మంత్రి సామాజిక వర్గానికి చెందిన వారినే వైస్ ఛాన్సలర్స్ గా నియమించుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ హయాంలో సామాజిక, సాధికారత అనేది కేవలం అంకెల్లో మాత్రమే తప్ప, వాస్తవ రూపంలో ఎక్కడ లేదని విమర్శించారు. 20 సంవత్సరాల క్రితం మంజూరైన షాదీఖానా  కోసం 20 వేల మంది మైనారిటీలు ఎదురుచూస్తున్నారని, దాని నిర్మాణ పనులు నేటికీ పూర్తి కాకపోవడం దారుణమని విమర్శించారు. ఈ సమస్యపై అనేక సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా ఆగిపోయిన షాదీఖానా నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నిరంతరం కరవు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి వరప్రసాదమైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుందో ? అర్థం కాక ఈ ప్రాంత రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని  అన్నారు. తాము అధికారంలోకి వస్తే ఒక్క సంవత్సరం లోపే వెలిగొండ ను  పూర్తి చేస్తామని చెప్పిన జగన్ ఐదు సంవత్సరాలు కావస్తున్న నేటికీ పూర్తి చేయకపోవడం ఈ ప్రాంత ప్రజలను తీవ్రంగా మోసగించడమేనని అన్నారు. ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని వెలిగొండ నిర్మాణ పనులకు  అధిక నిధులు కేటాయించి పూర్తి చేయాలని, లేనిచో ఈ ప్రాంత ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించరని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సయ్యద్ జావిద్ అన్వర్, గాలి వెంకటరామిరెడ్డి లు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు జక్కుల బ్రుయ్య, నేతి పాలెం బాబు,నాసర్, ఉద్దీన్, ఎస్ కె భాష, సోషల్ మీడియా కో ఆర్డినేటర్  ఖాదర్ భాషా, పొదిలి టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్  మస్తాన్ వలీ, నబీరసూల్,ఎస్ కె.ఇస్మాయిల్, సమ్మద్ తదితరులు పాల్గొన్నారు




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)